PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి:75 సంచిక:20 7.5.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

**డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు**

♦ బర్త్‌డే పార్టీలు, ఎంగేజిమెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు,కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)

♦ ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్. ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

D.R. UTTHAMA ★★★ HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# అధికారాంతమందు ఆ అయ్య సౌభాగ్యమేమిటో?

అధికారం చేజారిన తర్వాత తెలుగుదేశం పరిస్థితి ఎట్లా వుంటుంది అనే ప్రశ్న సర్వత్రా విన్పిస్తున్నది. చంద్రబాబు ఎంత మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా ఆయన నుదుట ప్రతిపక్షం రాత తప్ప పాలనాయోగ్యత లేదన్న నిజం అందరికీ అర్థమై పోయింది. ప్రతిపక్షంలో తెలుగుదేశం పార్టీ కాని, చంద్రబాబు కాని అత్యంత సమర్థవంతంగా పని చేయగలరు అన్నది నిర్వివాదాంశం. వారి దగ్గర విస్తృత స్థాయిలో వనరులు, వ్యవస్థీకృత రాజకీయ యంత్రాంగం వున్నాయి. దేశంలో అత్యంత సంపన్నమైన రాజకీయ పార్టీగా ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి గుర్తింపు వుంది. 125ఏళ్ల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పటి వరకు ఢిల్లీలో స్వంత ఆఫీసు భవనం లేదు. ప్రభుత్వం కేటాయించిన ఇంటిలోనే కాలం గడుపుతున్నారు. కాని తెలుగుదేశం పార్టీకి హైదరాబాద్‌లో దాదాపు 100కోట్ల రూపాయల విలువ చేసే స్వంత భవనం వుంది. అందులోని వసతులు అమెరికాలో రిపబ్లిక్, డెమాక్రటిక్ పార్టీలకు కూడా వుండవనడం నిజం. గ్రామ స్థాయిలో కార్యకర్తలకు సంబంధించి సమగ్ర డేటా బేస్ వుంది. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ భవనాలున్నాయి. రాష్ట్రమంతా చురుకైన కార్యకర్తలున్నారు. వారి నిబద్ధత తిరుగులేనిది. ఐదేళ్లే కాదు, పదేళ్లు అధికారంలో లేక పోయినా వారు పార్టీ వదిలే పరిస్థితి వుండదు. కాంగ్రెస్ కంటే మెరుగ్గా పార్టీని కాపాడుకోగల సమర్థత చంద్రబాబులో వుంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బాధ్యత నిర్వహణలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు పట్ల ఎవరికీ అనుమానాలు లేవు. ఇంకా చెప్పాలంటే కాంగ్రెస్ కంటే మెరుగ్గా పని చేస్తుందన్నది నిజం. పత్రికలు, టివి ఛానళ్ల మద్దతు చంద్రబాబుకు వుండడం అందుకొక కారణం. కాంగ్రెస్‌కు ఏనాడు కూడా ఈ అవకాశం లేదు.

అయితే తెలుగుదేశం పార్టీలో అంతర్గతంగా చంద్రబాబు పెత్తనం నిలుస్తుందా అన్నదే అందరినీ వేధిస్తున్న ప్రశ్న. 1996లో అధికారంలోకి వచ్చినప్పుడు ఆయన ఎమ్మెల్యేలను అనుసరించి వెళ్లాడు; కాని 1999లో తిరిగి అధికారం చేపట్టినప్పటి నుంచి ఆయన తీరు మారి పోయింది. ఎమ్మెల్యేలను పురుగుల కంటే హీనంగా చూశారు. పార్టీలో నేతలకు కనీస పాటి విలువ ఇవ్వలేదు. ప్రభుత్వ నిర్వహణలో మంత్రులను డమ్మీలుగా మార్చి పారేశాడు. పార్టీలో తన కంటే సీనియర్లను కూడా హెడ్‌మాస్టర్, స్కూల్ పిల్లలను ఆడించినట్లు ఆడించాడు. ఏ నిర్ణయంలోనూ సలహా సంప్రదింపులు లేవు. ఢిల్లీ ప్రభుత్వాలలో పలుకుబడి, పారిశ్రామిక వర్గాలతో స్నేహం, విదేశీ ప్రముఖులతో సాన్నిహిత్యం వంటి వాటి వల్ల తాను అందరి కంటే అధికుడను అనే తీరులో ప్రవర్తించాడాయన. ఆయన్ను ఎదిరించి పార్టీలో బ్రతకడం కష్టం అన్న భయంతో అందరూ కడుపులో ఆవేదన దాచుకుని, బయటకు నవ్వుతో కాలం గడిపేశారు. ఈ ఎన్నికలలో కూడా చంద్రబాబు ఎవరి సలహా సంప్రదింపులు తీసుకోలేదు. టిక్కెట్ల ఎంపిక నుంచి, ప్రచార వ్యూహం వరకు అంతా తానే నిర్వహించాడు. పార్టీలో వున్నది తానొక్కడినేనన్నట్లు కన్పింపచేశాడాయన. ఒక్క మాటలో చెప్పాలంటే నియంత పోకడలు అనుసరించాడు. పార్టీ గెల్చి వుంటే ఇప్పుడు కూడా ఎవరూ ప్రశ్నించే అవకాశం వుండేది కాదు. కాని ఓటమి ఎదురౌతుంది కాబట్టి ఇంతకాలం మూతపడి వుండిన నోళ్లన్నీ తెరిపిన పడబోతాయన్నది పరిశీలకుల అంచనా. హోం మంత్రి దేవేంద్రగౌడ్ అందరి కంటే ముందుగా ఆ దారిలో నడిచారు. అయితే ఫలితాలు వెలువడక ముందు జరిగింది కాబట్టి ఆయన్ను మందలించి మరీ నోరు మూతవేశాడు చంద్రబాబు. రేపు ఫలితాలు బయటపడి, తెలుగుదేశం పార్టీ అత్యంత అవమానకర రీతిలో ఓటమి ఎదుర్కొన్న నిజం రుజువు అయిన తర్వాత ఈ మందలింపులు, నియంత్రణలు చేసే అవకాశం చంద్రబాబుకు వుంటుందా అన్నది సందేహమే. ఒక అంచనా ప్రకారం తెలుగుదేశం పార్టీకి 50 లోపల అసెంబ్లీ సీట్లు; మూడు లేదా నాలుగు మాత్రమే ఎమ్పీ స్థానాలు వస్తాయని చెప్తున్నారు. అదే జరిగితే ఇటు హైదరాబాద్‌లోనే కాక, అటు ఢిల్లీలో కూడా ఆయన బలహీన పడి పోతాడు. ఆ స్థితిలో సీనియర్ నాయకులందరూ చంద్రబాబు వల్లనే ఓటమి అనే నినాదంతో తిరుగుబాటు చేసే అవకాశం స్పష్టంగా కన్పిస్తున్నది. వారు పార్టీ నుంచి బయటకు వెళ్లే ఆలోచనతో కాకపోయినా - ఇంత కాలం తమకు జరిగిన అవమానాలకు బదులు చెప్పడం కోసం చంద్రబాబును వేధిస్తారన్నది రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. 11తేది మధ్యాహ్నం నుంచే ఈ పోకడలు పార్టీని అతలా కుతలం చేయబోతాయి. దేవేంద్ర గౌడ్, తుమ్మల నాగేశ్వరరావు, విద్యాధర్‌రావు, యనమల రామకృష్ణుడు, ఎర్రంనాయుడు వంటి వారంతా ఈ విప్లవకారుల బృందంలో వుంటారని అంచనా. ఇంత మంది నుంచి ఎదురయ్యే విమర్శలు, వత్తిడి

తరువాయి 8వపేజీలో

## ఢిల్లీ పరిశీలకులు రాకముందే సిఎల్పీ సమావేశం?

కొత్త ముఖ్యమంత్రిగా తన ప్రమాణ స్వీకారానికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు సన్నాహాలు చేస్తున్నారు. 11తేది మధ్యాహ్నానికంతా ఫలితాలు వెల్లడవుతాయి కాబట్టి, ఆ రాత్రే బయలుదేరి అందరు హైదరాబాద్ చేరుకోవాలని వర్తమానాలు పంపుతున్నారు. ఢిల్లీ పరిశీలకులు వచ్చే లోగా మెజారిటీ ఎమ్మెల్యేలతో అనధికార సిఎల్పీ సమావేశం పెట్టి రాజశేఖరరెడ్డికే తమ మద్దతు అనే సూచన ఇవ్వాలన్నది ప్రయత్నం. దానివల్ల ఢిల్లీ పరిశీలకులు కూడా వేరే ఆలోచన చేసే అవకాశం వుండ

తరువాయి 8వపేజీలో

# పందాలకు ఆస్తులు వడ్డే వెర్రితనం

రాజకీయమే ఒక జూదం; ఇది వరకటి సంగతేమో కాని, ఇప్పటికిప్పుడైతే మాత్రం అది నూటికి నూరుపాళ్లు నిజం. అచ్చా బొమ్మా ఆటకు, ఎన్నికలలో పోటీకి పెద్ద తేడా కన్పించడం లేదు. అటువంటి జూదంతో జూదం ఆడుతున్నారు కొందరు వెర్రినాగమ్మలు. ఏ స్థానంలో ఎవరు గెలుస్తారు అనే అంచనాలపై పందాలు జోరుగా నడుస్తున్నాయి. కృష్ణ, గుంటూరు, గోదావరి జిల్లాలకు పరిమితమై వుండేవి ఈ పందాలు ఇది వరకు. కోళ్లమీద, ఎద్దుల మీద, పొట్టేళ్ల మీద పందాలు కట్టి ఆస్తులు తగలేసుకునే చరిత్ర వుంది వారికి. ఆ జాడ్యం ఇప్పుడు నెల్లూరు జిల్లాకు కూడా ప్రాకింది. క్రికెట్ ఆట మీద బెట్లు కట్టడం నేర్చుకున్న ప్రబుద్ధులు తమ జూద ప్రావీణ్యాన్ని ఎన్నికల క్రీడపై సైతం కేంద్రీకరిస్తున్నారు. లక్షలలో నడుస్తున్నాయి పందాలు. సర్వేపల్లి నియోజక వర్గంపై అధికంగా నడుస్తున్నాయి పందాలు. ఒక దశలో తెలుగుదేశం అభ్యర్థి చంద్రమోహనరెడ్డి గెలుస్తాడు అని పందాలు కట్టేవారు రూపాయికి రూపాయ నలభై పైసలు వరకు ఇవ్వజూపారు. ఒక్కొక్కరు పది లక్షలు, పదిహేను లక్షల వరకు పణంగా పెట్టారు. పల్లెలలో సాధారణ రైతులు సైతం వీటికి సిద్ధపడడం విశేషం. పందెం అంటే నోటి

**సర్వేపల్లిపైనే అధిక ఆసక్తి**

మాట కాదు - అప్పటికప్పుడు మధ్యవర్తుల దగ్గర మొత్తం డబ్బు డిపాజిట్ చేయాలి. రైతుల దగ్గర అంతంత సొమ్ము కరెన్సీ రూపంలో వుండడం అసాధ్యం కాబట్టి, ఆస్తులు తాకట్టు పెట్టి మరీ పందాల జూదం ఆడుతున్నారు. రేపు వారి గతి ఏమిటి అని తల్చుకుంటే బాధ కల్గుతుంది. పందెంలో ఓడిన వారు పురుగుల మందు త్రాగి చచ్చే దుర్ఘటనలు కూడా వినబోతాం మనం. సర్వేపల్లి తర్వాత నెల్లూరు, కోవూరు, అల్లూరుల మీద కూడా నడుస్తున్నాయివి. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందా రాదా అనేది ఒకటి నడుస్తుంది. ఎన్‌డిటివి ఎగ్జిట్ పోల్ ముందు ఈ పందెం రూపాయికి రూపాయి లెక్కలో నడిచింది. ఎగ్జిట్ పోల్ ఫలితాల తర్వాత రూపాయికి అరవై పైసలకు తగ్గిపోయింది. ఇది రాష్ట్ర స్థాయిలో నడిచే పందెం కాబట్టి కోట్లలో వుంది ఒక్కొక్క లావాదేవీ.

నెల్లూరు జిల్లాలో ఇప్పటి వరకు ఇరవై కోట్ల పైగా పందాలు ఒడ్డి వున్నారని అంచనా. గత ఎన్నికలలో ఒక్క అల్లూరులో మాత్రం ఈ జూద జాడ్యం కన్పించింది. ఒక కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అప్పట్లో 10 లక్షల రూపాయలు నష్టపోయాడు. ఆ దెబ్బ నుంచి ఇప్పటి వరకు కోలుకోలేదు ఆ అమాయకుడు. ఈసారి ఇంకెందరు చేరుతారో ఆ జాబితాలో?

**ఆహ్వానము**



ప్రముఖ చరిత్ర పరిశోధకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి

**క.శ. నేలనూతల శ్రీ కృష్ణమూర్తి (N.S.K.) గారి**

స్మారకోపన్యాసం 09-05-2004తేది ఆదివారం సాయంత్రం 6.30 గం॥లకు శ్రీ రేబాల లక్ష్మీ నరసారెడ్డి పురమందిరంలో జరుగుతుంది.

పై సభలో

భారతీయ పురావస్తు శాఖ, పూర్వ సంచాలకులు

**శ్రీ ఇంగువ కార్తికేయ శర్మ గారు**

"చరిత్ర - పురావస్తు విజ్ఞానం" అనే అంశంపై ఉపన్యసించి N.S.K. గారి సార్థక సమ్మానమును స్వీకరిస్తారు.

శ్రీ వేదం వేంకట రామన్ గారి కృషితో N.S.K. గారి మిత్ర బృందం ఏర్పాటు చేసిన శాశ్వత నిధితో ప్రతి యేడు నెల్లూరు వర్ధమాన సమాజం వారి ఆధ్వర్యంలో N.S.K. స్మారకోపన్యాసం జరుగుతుంది.

పై కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే.

N.S.K. కుటుంబ సభ్యులు...

# సణుగుడు

* రామోజీరావు గారూ,
పాహిమాం... రక్షమాం!

తెలుగు పత్రికా రంగానికి నయం కాని తెగులు సోకింది. ఏ పురుగు మందులు కూడా దానిపై పని చేస్తాయన్న నమ్మకం కల్గడం లేదు. అయితే దాని వల్ల నష్టం పత్రికలకు కాదు; ప్రజలకు. ప్రజాస్వామిక వ్యవస్థ మూలుగులను పీల్చి పిప్పి చేసే వేరు పురుగు వంటి తెగులు అది. దాని పేరు ప్రకటనల పోటీ; దానికి కారణం ధన వ్యామోహం. డబ్బు ఎవరికీ చేదు కాదు; ధన సంపాదన తప్పు కాదు. అయితే దేనికైనా ఒక నియమం వుంటుంది. వుండాలి; కట్టుబాట్లు, నియమాలు, నిగ్రహాలపై నడవడమే సాంఘిక ధర్మం. సృష్టి కొనసాగాలంటే స్త్రీ, పురుషుల మధ్య శారీరక సంబంధం తప్పనిసరి. అట్లని బిడ్డతో రమించాలని తల్లి కోరదు; చెల్లితో కామ వాంఛ తీర్చుకోవాలని అన్న ప్రయత్నించడు. వావి వరస పాటించాలన్నది సంఘ నియమం. తల్లికైనా, చెల్లికైనా, కూతురుకైనా, పెళ్లానికైనా అవయవాలు ఒకటే. కాని అనుబంధాలు వేరు. మానవ సంబంధాలలో నిర్దిష్టమైన అనుభూతులు, సంబంధాలు, ఆప్యాయతలు, అనురాగాలు, ఆత్మీయతలు నిర్దేశించింది సంఘం. దాన్ని తప్పితే వూళ్లో తిరిగే పందులకు, ఇళ్లలో నివసించే మనుషులకు తేడా వుండదు. సంఘ నిర్ణయాలు పాటించబట్టే కొన్ని వేల తరాలుగా, లక్షల సంవత్సరాలుగా సామాజిక పరంపర సజీవంగా, నిరంతరాయంగా కొనసాగుతూ వుంది.

## డోలేంద్ర

తెలుగు దినపత్రికలు వూళ్లలో పందుల కంటే, వూర కుక్కల కంటే హీనంగా, హేయంగా, నీచంగా, దౌర్భాగ్యంగా, దగుల్బాజీతనంగా వ్యవహరిస్తున్నాయి. తెలుగు పత్రికా రంగంలో చాలా కాలం క్రితమే పెడ బుద్ధులు పుట్టాయి. పది పన్నెండేళ్లనాడే బండి గాడి తప్పింది. కాని ఇంతకాలం అందరూ దానితో సర్దుక పోయారు. కాని ఇప్పుడా హద్దులు దాటి పోయాయి; బుద్ధులు కుళ్లి పోయాయి. ఇక ఎంత మాత్రం వీటిని సహించడం పాఠకులకు మంచిది కాదు; ప్రజలకు క్షేమం కాదు; ప్రజాస్వామ్యానికి భద్రత లేదు. ఈ ఎన్నికలలో అభ్యర్థులు, పార్టీల ప్రకటనల కోసం ఒక్కొక్క పత్రిక అనుసరించిన పద్ధతులు చూస్తుంటే భయం వేస్తున్నది; జుగుప్స కల్గుతున్నది. పత్రికా యాజమాన్యాలు, మేనేజర్ల స్థాయి నిర్వాహకులు, సంపాదకులు, విలేకరులు అందరూ కలిసి సమిష్టిగా; ఎవరికి వారు విడివిడిగా రాజకీయ ధనాన్ని దోచుకోవడానికి అనుసరించిన పద్ధతులు ఎంత హీనమైనవో వర్ణించతరం కాదు. వ్యాపారం పేరిట వారు అనుసరించిన పద్ధతులు వ్యభిచారం కంటే హేయంగా వున్నాయి. వ్యభిచారిణి అయినా ఒక విటుడితో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ఆ పూటకు వేరొకరిని దగ్గరకు రానీయదు. కాని పత్రికా యాజమాన్యాలకు ఆ నియమం కూడా లేదు. వారి ప్రవర్తన చూస్తే వ్యభిచారిణులు కూడా సిగ్గుపడే రోత పరిస్థితి.

వార్తలనే ప్రకటనలుగా అమ్మి సొమ్ము చేసుకోవచ్చనే దురాలోచన ఏ పత్రికా నిర్వాహకుడి బుర్రలోనో పుట్టింది. దానికి యాజమాన్యాలు తల ఊపాయి. ప్యాకేజి వార్తలనే అందమైన పేరు పెట్టి అభ్యర్థుల మీద దాడికి దిగారు. వారి స్థాయి, స్తోమత, శక్తి, పోలింగ్ తేదికి వుండే వ్యవధిలను బట్టి ఒక్కొక్కరికి ఒకటిన్నర లక్ష నుంచి ఐదు లక్షల వరకు బేరం పెట్టారు. బ్లాక్‌మెయిల్ చేసి, బెదరించి, భయపెట్టి, రకరకాల ఒత్తిడులు చేసి డబ్బు గుంజారు. ఒప్పుకుని, డబ్బు కడితే సరే; లేకుంటే అభ్యర్థుల పని అంతే సంగతులు; వ్యతిరేక వార్తలు, విమర్శలు, తిట్లు, శాపనార్థాలతో చిత్రహింసలు పెట్టారు. ఆ ఒత్తిడి తట్టుకోలేక రిజర్వుడు స్థానాల అభ్యర్థులు కూడా ఎంతో కొంత ముట్ట చెప్పుకోక తప్పలేదు. బేరం కుదిరిన తర్వాత అలనాటి విదూషకులను మించిపోయి పొగడ్తలు ముంచెత్తాయి పత్రికలు. ప్రజా బంధు, దీన బంధు, జన సింధు వంటి బిరుదులెన్నో తగిలించాయి. భుజకీర్తులు తగిలించి, కైవారాలెత్తి, వింజామరలు వీచి, వారి వంటి వారు ఇలలోనే లేరనే భ్రమ పాఠకుల మెదళ్లలో చొప్పించే ప్రయత్నం చేశాయి. అది వార్త కాదు, ప్రకటన అనే సూచన కూడా చేయలేదు కొన్ని పత్రికలు. చదివే వాడికి ఏది వార్తో, ఏది ప్రకటనో అర్థమే కాలేదు. మొదటి పేజీలో కూడా అదే తంతు. బ్యానర్ హెడ్డింగ్ కూడా అదే. యాజమాన్యాలు ఈ దరువుకు మళ్లుకోవడంతో యూనిట్ మేనేజర్లు, ఎడిషన్ ఇన్‌ఛార్జ్‌లు, డెస్క్ ఎడిటర్లు, రిపోర్టర్లు, స్టాఫ్ రిపోర్టర్లు తమ తమ స్థాయిలలో అభ్యర్థులను పీడించడం మొదలు పెట్టారు. ఎవరి రేటు వారిదే. పాతిక వేల నుంచి లక్ష వరకు గుంజారు. అడిగింది ఇవ్వకుంటే నరకం చవి చూపించారు. జిల్లా కేంద్రాల వారే అందినంత జవురుకున్నప్పుడు తామెందుకు వదిలి పెట్టాలని మండల రిపోర్టర్లు మళ్లుకున్నారు. వారిని కూడా సంతృప్తి పరచక తప్పలేదు. లేకుంటే మనశ్శాంతి అసాధ్యం. ఏ స్థాయిలోని వారూ తాము చేస్తున్నది ఎల్లో జర్నలిజం అని ఒక్క క్షణం కూడా

తొరవ 7వ పేజీలో



జొన్నవాడ రేవు వద్ద బోటు షికారును ప్రారంభిస్తున్న దేవస్థానం ఛైర్మన్ పద్మాల రాధాకృష్ణారెడ్డి ప్రక్కన ఇఓ ప్రభాకర్ కూడా వున్నారు.


# శ్రీ నేతాజీ (M S R) పైలట్ హైస్కూల్

Opp: విజయమహల్, నెల్లూరు -1. ఫోన్స్ : 2329470, 2328824; సెల్: 94402 83272

సాధారణమైన విద్యార్థులను చేర్చుకొని అసాధారణమైన మార్కులు తెప్పించడమే మా శ్రీ నేతాజీ (M.S.R.) పైలట్ హైస్కూల్ ప్రత్యేకత.

గత 7 సం॥ల నుండి S.S.C.లో 500 మార్కులకు పైగా ప్రతి సంవత్సరం అభివృద్ధి పథంలో మార్కులు సాధించిన విద్యార్థుల వివరములు

| 1997-98 | 1998-99 | 1999-2000 | 2000-2001 | 2001-2002 | 2002-2003 | 2003-2004 |
|---|---|---|---|---|---|---|
| 2 | 5 | 8 | 17 | 26 | 34 | 44 |




### మా ప్రత్యేకతలు

- బాల బాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి.
- నెల్లూరు పరిసర ప్రాంతాలన్నిటికీ బస్సు, వ్యాను సౌకర్యం కలదు.
- విశాలమైన తరగతి గదులు కలిగిన స్కూలు భవనములు.
- పిల్లల మనోవికాసానికై బాల విజ్ఞాన వేదిక.
- స్కూలు విద్యతో పాటు నవోదయ, కోరుకొండ, AP గురుకుల పాఠశాల, APRJC, పాలిటెక్నిక్‌లలో ఉత్తమ శిక్షణ ఇవ్వబడును.

గమనిక: LKG to X Class అడ్మిషన్ టెస్ట్ ప్రతి ఆదివారము (మే 2, 9, 16, 23, 30 తారీఖులలో) తెలుగు & ఇంగ్లీషు మీడియంలలో ఉ॥ 9.00గం॥ల నుండి మ॥ 12.30 గం॥ వరకు జరుగును.

నేతాజీ సుబ్బారెడ్డి, కరస్పాండెంట్

## జిల్లా వార్తలు

# భలే మంచి చౌకబేరం

ప్రజలను మత్తులోకి నెట్టి కరెన్సీ నోట్లను ఎరగా వేసి ఓట్లను కొల్లగొట్టాలనుకున్న అభ్యర్థుల ఆశలు అడియాశలయ్యాయి. పోలింగు తేదీకి రెండు రోజుల ముందు ప్రధాన పార్టీల అభ్యర్థులు కలువాయి మండల నాయకులకు

### కలువాయిలో ఎన్నికల మద్యం

రహస్యంగా ముట్టజెప్పిన డబ్బు, లిక్కరు ఇప్పటికీ ఆ నాయకుల ఇళ్లలోనే భద్రంగా వుంది. ఓటర్ల దరి చేరలేదు. బరిలో వున్న ప్రధాన పార్టీల వారు ఒకరు వంద రూపాయలకు కొన్న ఓటును మరొకరు 300 రూపాయలకు కొనుగోలు చేసి అదనంగా చీప్ లిక్కరు క్వార్టరు బాటిల్స్‌ను కొన్ని ప్రాంతాల్లో పంచారు. మండల మొదటి శ్రేణి నాయకులు మొక్కుబడిగా కొంత మేర డబ్బును పంచి పెద్ద మొత్తాలను బొక్కేశారు. అలాగే చీప్ లిక్కరు పంపకాలు చేపట్టిన ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు తామేమీ తక్కువ తినలేదన్నట్లు కేసులకు కేసులు మద్యాన్ని తమ ఇళ్లలో భద్రంగా చేసుకొని నామమాత్రం కొన్ని బాటిళ్లు పంచారు. పోలింగు అనంతరం నాయకులు దాచేసుకున్న నోట్ల కట్టలు, మద్యం కేసులు ప్రతి రోజు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ద్వితీయ శ్రేణి నాయకులు బెల్టు షాపుల వాళ్లకు మద్యం కేసులను అమ్ముకుంటుండగా, తృతీయ శ్రేణి నాయకులు వీధుల్లో బాహాటంగా కారుచౌకగా మద్యం బాటిల్స్‌ను అమ్ముకొంటున్నారు. పీకల దాకా తాగే మరో రకం నాయకులు తమ ఇళ్లలోనే ప్రతి రోజు మందు పార్టీల సంబరాలు చేసుకుంటున్నారు. దీంతో మండల కేంద్రమైన కలువాయిలోని వైన్‌షాపులకు బేరాలు లేక వెలవెలపోతున్నాయి. కాని బరిలో నిల్చున్న ప్రధాన పార్టీ అభ్యర్థులు తమ డబ్బు, లిక్కరులతో తమకు తెగ ఓట్లు పడిపోయాయనుకుంటూ ఎవరికి వారు గెలుపు తమదేనన్న ధీమాలో మునిగి తేలుతున్నారు.

# ఆదాల పుట్టిందెక్కడ?

ఆదాల ప్రభాకర్‌రెడ్డి అల్లూరులో పుట్టాడా లేక సర్వేపల్లిలో పుట్టాడా అనే ధర్మ సందేహం ఆపద్ధర్మ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి కల్గింది. మంగళవారం అల్లూరు నియోజక వర్గం

### సోమిరెడ్డి శంక

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశం బుచ్చిలోని ఎస్.ఎస్.కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రమోహన్

తొరవ 12వపేజీలో

# వెయ్యికి పోస్టల్ బ్యాలెట్

ఆత్మకూరు నియోజక వర్గంలో ఉద్యోగస్తుల పోస్టల్ బ్యాలెట్‌కు మంచి గిరాకీ ఏర్పడింది. నియోజక వర్గంలో తొమ్మిది వందల పోస్టల్ బ్యాలెట్లు వున్నాయి. వీటిని కాంగ్రెస్ అభ్యర్థి బి.సుందరరామిరెడ్డి, బిజెపి అభ్యర్థి బొల్లినేని కృష్ణయ్యనాయుడు ఇరువురు 7 వందల నుంచి వెయ్యి రూపాయల వరకు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాల్లో తమ ప్రతినిధులను ఏర్పాటు చేసి ఉద్యోగ సంఘాల నాయకుల ద్వారా పోస్టల్ బ్యాలెట్ కొనుగోలు ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ఉద్యోగస్తులు ఖాళీ బ్యాలెట్ పేపర్‌ను రాజకీయ నాయకులకు ఇస్తే వారే ఓట్లు వేసుకొంటున్నారు. చేజర్ల మండలంలో మాత్రం ఇండిపెండెంట్ అభ్యర్థి కొమ్మి లక్ష్మయ్య నాయుడు ముఖ్య అనుచరుడైన ఎంపిపి బాలిరెడ్డి ఉద్యోగస్తుల నుంచి పోస్టల్ బ్యాలెట్‌ను స్వీకరించి తమ నాయకుడు లక్ష్మయ్య నాయుడుకు అందజేస్తున్నారు.

### ఆత్మకూరులో వేలం పాట

డబ్బులు పంపిణీ లేకుండానే కొమ్మి ఈ తతంగం చేస్తున్నాడు. ఆత్మకూరు మండల ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ కూడా ఇటీవల టిడిపి నుంచి బహిష్కరించిన ఎంపిపి శేషారెడ్డికి కొమ్మికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగస్తుల నుంచి అడిగి తీసుకొని స్వయంగా అందజేస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ల ద్వారా వచ్చే ఓట్ల కోసం అభ్యర్థులు పోటీ పడుతున్నారు. బాధ్యత గల ఉద్యోగస్తులు డబ్బులకు పోస్టల్ బ్యాలెట్లను అమ్ముకోవడం దారుణం.

# ఆటోల జోరు ఆర్టీసి బేజారు

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ప్రైవేటు ఆటోల జోరు ఎక్కువ కావడంతో ఆర్టీసీ బస్సులు ఖాళీగా తిరుగుతున్నాయి. నిన్న మొన్నటి దాకా ప్రైవేటు బస్సులు, ఆర్టీసీల మధ్య జరిగిన కోల్డ్‌వార్ నేడు ఆటోలు, ఆర్టీసీల మధ్య జరుగు తూంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రతినిత్యం ప్రజలు బుచ్చికి వస్తుంటారు. ప్రజలకు తగ్గ అవసరాలను ఆర్టీసీ గుర్తించక పోవడంతో ప్రైవేటు ఆటోల బెడద ఎక్కువైంది. బుచ్చి - దెమ్నూరు బస్టాండులో ఒకప్పుడు ఆటోలు కనిపించేవి కావు. ప్రస్తుతం ఈ బస్టాండు నుంచి 50 ఆటోల దాకా తిరుగుతూ ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్నాయి. ప్రతినిత్యం బస్టాండులో ఆటో, ఆర్టీసీ వాళ్లకు, స్థానిక వ్యాపారులకు గొడవలు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం ఒక ఆటో డ్రైవర్, ఆర్టీసీ డ్రైవర్ కలబడి కొట్టుకోవడంతో పెద్ద గొడవ జరిగింది. ఈ ఆటోల దెబ్బకు ఇద్దరు ప్రైవేటు బస్సుల యజమానులు కలెక్షన్లు లేక బస్సులను అమ్మేసుకొన్నారు. బుచ్చి పోలీసులకు ప్రజా సమస్యల కంటే వారి స్వంత ఆదాయ వనరులను మెరుగు పరుచుకోవడంలోనే ఎక్కువ ఆసక్తి. సి.ఐ.గారికి జూన్‌లో రిటైర్‌మెంట్. ఆయన ఇటువంటివి పట్టించుకోడు. ఇక ఎస్.ఐ. గారు డబ్బు లొస్తాయంటేనే ఏ వ్యవహా రంలోనైనా తలదూరుస్తారు. ఇక ప్రజల సమస్యలను ఎవరు పట్టించుకొంటారు?

### పేదల భూముల ఆక్రమణ

గూడూరు మునిసిపాలిటీ పరిధి లోని సాధుపేటలో నివసించే పేద.

తొరవ 12వపేజీలో


# నో డౌట్ !

హైస్కూల్ స్థాయిలో కూడా...

# నారాయణ దే పైమెట్టు

ఇదిగో నిదర్శనం

566 / 600



N. Mani Kumar
HT No. 392570

564 / 600



M.Anjali Reddy
HT No. 392287

560 / 600



K. Sahithya
HT No. 392721

| | |
|---|---|
| పరీక్షకు హాజరైన మొత్తం విద్యార్థులు | : 123 |
| ప్రథమశ్రేణి | : 104 |
| ద్వితీయశ్రేణి | : 13 |
| తృతీయశ్రేణి | : 01 |
| ఉత్తీర్ణులైన మొత్తం విద్యార్థులు | : 118 |

| మ్యాథ్స్ ఎనాలసిస్ | | |
|---|---|---|
| 100 కి 100 మార్కులు సాధించిన విద్యార్థులు | - | 07 |
| 100 కి 98 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు | - | 20 |
| 100 కి 90 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు | - | 65 |

| సైన్స్ ఎనాలసిస్ | | |
|---|---|---|
| సైన్స్‌లో గరిష్ఠ మార్కులు | - | 99 |
| 100 కి 95 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు | - | 20 |
| 100 కి 90 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు | - | 45 |

వేలాది తల్లిదండ్రుల కోరిక మేరకు ...
వారి చిన్నారుల బంగారు భవితవ్యం కొరకు ...
ఇప్పుడు ... ఇక్కడే ...
ఈ విద్యా సంవత్సరం నుండే .... ఆరంభిస్తోంది.

నర్సరీ నుండి హైస్కూల్ వరకు ...

అడ్మిషన్లు కొరకు సంప్రదించండి — ప్రిన్సిపాల్

NARAYANA HIGH SCHOOL
డే & రెసిడెన్షియల్
మినీబైపాస్ రోడ్, రామలింగాపురం, నెల్లూరు. ఫోన్ : 2324936

# సణుగుడు

2వ పేజీ తరువాయి

సిగ్గుపడలేదు. అది తప్పు అని భావించలేదు. బందిపోటు దొంగల వలె ప్రవర్తించారు పత్రికా యాజమాన్యాలు; పాత్రికేయులు.

దీనితో రాజకీయ వాదుల దృష్టిలో విలేకరి అంటే అడుక్కుతినే వాడికి వున్న విలువ కూడా మిగలలేదు. కుష్టు రోగిని చూసినట్లు చూస్తున్నారు; పిక్‌పాకెట్ కొట్టేవాడితో మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లు డిక్టేషన్ వలె జరుగుతున్నాయి. పది మందిలో నేను పాత్రికేయుడిని అని చెప్పుకోవడానికే మనసు చచ్చి పోతున్నది. పాత్రికేయుడు కాని, యాజమాన్యం కాని తమ తమ పత్రికలను తల్లితో సమానంగా భావించాలి; పూజించాలి; ఆ తల్లినే తార్చి, డబ్బు చేసుకునే నీచానికి దిగజారిన వాడికి ఇక సమాజంలో విలువ ఏమి వుంటుంది? వందలాది కోట్ల రూపాయల ఆస్తులు, ధనరాశులు కల్గిన పత్రికా యజమానులు తార్పుడుగాళ్ల వలె మారి పోయిన తర్వాత పత్రికల పట్ల విశ్వాసం ఎట్లా మిగులుతుంది? ఈ మాటలు కఠినంగా, ఎబ్బెట్టుగా, నిష్ఠూరంగా, పచ్చి బూతుల వలె విన్పించవచ్చు. కాని వీధిలోకి వెళ్తే రాజకీయవాదులు పత్రికల వారిని ఉద్దేశించి మాట్లాడుతున్న భాషతో పోలిస్తే నేను చెప్తున్న ఆ ఉపమానం చాలా గౌరవప్రదమైనదని అర్థమౌతుంది.

గత పాతికేళ్ల నుంచి తెలుగు పత్రికా రంగంలో పాపపుణ్యాలకు కర్త, కర్మ, క్రియలన్నీ రామోజీరావు గారే. పల్లె పల్లెలో తెలుగింటి ముంగిట ఉషోదయం కంటె ముందు పత్రికను చేర్పించిన వాడు; తెలుగు వాడి చేత పత్రికను కొనిపించిన వాడు; పల్లెటూళ్లకు వార్తా గౌరవం సంతరించి పెట్టిన వాడు; ఆధునిక టెక్నాలజీతో తెలుగు పత్రికను అందంగా ముస్తాబు చేసిన వాడు రామోజీరావు గారే. ఆయన ప్రయత్నం లేకుంటే తెలుగు పత్రిక ఈనాడు ఏ రూపంలో వుండేదో వూహించుకోవడమే సాధ్యం కాదు. అదే సమయంలో వార్త పవిత్రతను, వ్యాఖ్య స్వేచ్ఛను పాడు చేసింది కూడా ఆయన యాజమాన్య ధోరణేననడం నింద కాని నిజం. ఏది వార్తో, ఏది వ్యాఖ్యో పాఠకుడికి అర్థం కాని పరిస్థితి కల్గింది ఈనాడు వల్లే. పత్రికా నిర్వహణలో సామాజిక బాధ్యత, ధర్మం, సంప్రదాయం అనే పదాలకు స్థానం తప్పించి; వ్యాపారమయం చేసిన వాడు కూడా ఆయనే.

ఇప్పుడు పత్రికలకు పట్టిన ఈకొత్త జాడ్యం ఆయనకు తెలిసి జరుగుతుందో, తెలియక జరిగిందో నాకైతే తెలియదు. ఆయనకు తెలిస్తే మాత్రం ఇంత నీచంగా పత్రికలను పాడు పెట్టేందుకు సమ్మతిస్తాడని భావించలేము. అయితే ఈ ఊబి నుంచి పత్రికలను, పాత్రికేయ విలువలను, పత్రికల గౌరవాన్ని, సామాజిక మన్ననలను కాపాడగల్గింది కాపాడవలసింది కూడా ఆయనేననడం నిజం. ఆయన ఒక్కడే ఒక శక్తి; ఒక సంస్థ. ఆయన తలచుకొంటె ఉద్యమాలు నిర్మించగలడు. నిర్మూలించనూ గలడు. అందువల్ల రామోజీరావు గారిని వేడుకొంటున్నాను. పాత్రికేయ విలువల భిక్ష పెట్టమని, పాహిమాం... రక్షమాం అని ప్రార్థియ పడుతున్నా. పత్రికలకు జరిగిన అపచారానికి ప్రాయశ్చితం చేసి పాత్రికేయ విలువలను శుద్ధి చేసి కనీస పాటి సామాజిక ధర్మాన్ని ప్రతి పత్రిక పాటించి తీరవలసిన స్థితి కల్పించేందుకు ప్రకటన వ్యామోహం పేరుతో పత్రికలు పాపపు పనులు చేయకుండా మానుకొనేట్లు ఆయన నడుం బిగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్క మాటతో, ఒక్క ఉపన్యాసంతో, ఒక సంపాదకీయంతో, ఒక సభతో జరిగిపోయే మార్పు కాదిది. కడిగి వేయగలిగినా పాపం కాదు. పాత్రికేయ వృత్తి ప్రమాణికతలను పునరుద్ధరించ డానికి ఒక ఉద్యమమే అవసరమవుతుంది. డబ్బు పిచ్చికి మందు అంత సులభంగా దొరకదు కదా? దీనికి నాయకత్వం వహించ కల్గిన అర్హత బాధ్యత కూడా రామోజీరావు గారికే వున్నాయి. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వంటి పాత్రికేయ సంఘాలు కూడా ఈ విషయంలో మౌనం పాటించడం ఎంత మాత్రం బాగా లేదు. పాత్రికేయుడికి, దారిదోపిడీ దారుడికి సమాజం దృష్టిలో ఒకే భావన ఏర్పడుతున్న నిజాన్ని అర్థం చేసుకోలేక పోవడం; చేసుకున్నా చూస్తూ వుండిపోవడం ఆ సంఘాలు చేస్తున్న ఘోరమైన తప్పు. పాత్రికేయుల జీతభత్యాలనే కాదు వారు కాపాడవలసింది; పాత్రికేయ విలువలను కూడా. యాజమాన్యాల ఆదేశంతో వార్తలను అంగడి సరకుగా అమ్మే నౌకరీ చేయడాన్ని అభ్యంతర పెట్టలేవా ఈ సంఘాలు? యాజమాన్యాలను నిలదీయడానికి వారికెందుకు భయం? కనీసం ఈ పెడ ధోరణుల పట్ల విస్తృత స్థాయిలో చర్చ అయినా ప్రారంభించకూడదా వారు?

# నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తరువాయి

నెల్లూరులో మొట్టమొదటి కంటి అద్దాల షాపు శ్రీరామా ఆప్టికల్స్ అధినేత వెలగపూడి హనుమంతరావు (78), 25తేది నెల్లూరులో మరణించారు. జిల్లాలో లైన్స్ క్లబ్ పెట్టిన పలు కంటి వైద్యశిబిరాల్లో ఉచితంగా కంటి అద్దాలిచ్చిన దానశీలి. ఈయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు.

***

కోవూరులో సీనియర్ న్యాయవాది కలికి కోదండరామిరెడ్డి(73) మే 1తేది మరణించారు. చనిపోయే రోజు వరకు బిజీ ప్రాక్టీసున్న న్యాయవాది.

***

నెల్లూరు వి.ఆర్ కాలేజిలో ఇంగ్లీషు లెక్చరర్‌గా గతంలో పని చేసిన పి.ఈశ్వరరావు(58) మే 1తేది మరణించారు. కాలేజి ఎన్.సి.సి. విభాగంలో పని చేసే రోజుల్లో మేజర్ ర్యాంకు పొందిన ఘనత గల్గిన లెక్చరర్. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు.

ఆత్మీయులను కోల్పోయిన పై నాలుగు కుటుంబాల వారికి మా సానుభూతి.



Date of Birth: 03-10-1929
Date of Demise: 28-04-2004

## కర్మక్రతువులు

**C. RADHA KRISHNA MURTHY**
Retd. Deputy Collector

హైదరాబాదులోని భారత సేవాశ్రమ్ సంఘ్, లోయర్ టాంకుబండ్ నందు మే 7, 8, 9తేదీలలో జరుపబడును.

కుటుంబ సభ్యులు...




